

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 04, జులై 2024 పేజీలు: 04

# చివరి శ్వాస వరకు ప్రజల కోసమే.. పనిచేస్తా



## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి. (నేటి ఫోకస్ న్యూస్)-జులై 03: ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతోనే ప్రతి గ్రామాన్ని సందర్శిస్తున్న, స్వయంగా ధరఖాస్తులు స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి. మూడో రోజు మన ఊరు - మన ఎమ్మెల్యే పల్లె బాట కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు.. రాయపర్తి మండలం రాగన్న గూడెం గ్రామాన్ని సందర్శించి ప్రజల వద్ద దరకస్థులు స్వీకరించారు. చివరి శ్వాస వరకు ప్రజలకోసం పని చేస్తానని నన్ను న్నమ్మి నాకు ఓటు వేసి గెలిపించిన పాలకుర్తి ప్రజల కోసమే పని చేస్తానని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి గారు అన్నారు.. బుధవారం మూడో రోజు మన ఊరు మన ఎమ్మెల్యే పల్లెబాట కార్యక్రమంలో మిగతా 2లో..

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

- రూ.8వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన గోపాల్‌పేట తహసిల్దార్ శ్రీనివాసులు
- నేడు హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో జడ్జి ఎదుట ప్రవేశపెట్టనున్న ఏసీబీ అధికారులు

2లో..



## దొడ్డిదారిన వచ్చినోళ్లు

# అభివృద్ధిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోం..

- డిసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్
- అనుమతుల్లేకుండా ఆస్పత్రిని ఎలా ప్రారంభిస్తారు?
- ఖిల్లా గణపురం తహసిల్దార్ పాండు శిలాఫలకం తొలగించే యత్నం..
- తహసిల్దార్‌పై ఎంపీపీ కృష్ణా నాయక్ ఆగ్రహం
- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు లేకుండానే ప్రారంభించిన చిన్నారెడ్డి

2లో..





# చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పనిచేస్తా

(మొదటిపేజీ తరువాయి..)

పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. రాయపర్తి మండలం రాగన్న గూడెం  గ్రామంలో సంబంధిత మండల అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించి పలు సమస్యలు తెలుసుకొని అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉదేశ్యంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.. ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో మీ ముందుకు వస్తున్నని తెలిపారు.. గత ప్రభుత్వాలు గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజల సమస్యలను సాధ్యమైన రీతిలో పరిష్కరం చెయ్యాలనే గ్రామాలలో తిరుగుతూ స్వయంగా వారి సమస్యలు విని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పార్టీ శ్రేణులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**



తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఓ రైతుతో లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడిన ఉదంతం బుధవారం సాయంత్రం వనపర్తి జిల్లాలో సంచలనం రేపింది. ఏసీబీ డిఎస్పి కృష్ణ గౌడ్ వివరాల మేరకు.. వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం పోలికపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జింకల బీడు తండాకు చెందిన ముడావత్ పాండు తన భార్య పేరున ఉన్న వ్యవసాయ పొలాన్ని 15 కుంటలు నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తు చేశాడని ఆయన తెలిపారు. జూన్ 20న, మీ సేవలో దరఖాస్తు చేసి 21న పాండు తన భార్యతో పాటు ఇద్దరు సాక్షులను వెంట తీసుకువెళ్లి తహసిల్దార్ శ్రీనివాసులును కలిసి నాలా కన్వర్షన్ చేయాలని కోరగా 15 వేలు లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరిగి జూన్ 26న మళ్లీ తహసిల్దార్‌ను కలువగా చివరికి 8వేలు ఇస్తేనే పని చేస్తానని చెప్పడంతో బాధితులు తమను సంప్రదించినట్లు కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మడావత్ పాండు తన భార్య సౌందర్యలతోపాటు తమ టీం ఆపరేషన్ ప్రారంభించగా తహసిల్దార్ శ్రీనివాసులు తాము రసాయనాలు కలిపిన నోట్లను తీసుకొని తన ప్యాంటు జేబులో పెట్టుకోగా వెంటనే తనిఖీ చేసి డబ్బులు పట్టుకుని తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులు పై కేసు నమోదు చేసి నేడు హైదరాబాద్ లోని నాంపల్లి కోర్టులో జడ్జి ముందు హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు.





# దొడ్డిదారిన వచ్చినోళ్లు అభివృద్ధిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

దొడ్డి దారిన వచ్చిన నేతలు అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోబోమని డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖిల్లా గణపురం మండలంలోని కర్నే తండాలో 2 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కనీస సమాచారం లేని ఆసుపత్రి ప్రారంభోత్సవాన్ని ఎలా నిర్వహిస్తారని తహసిల్దార్ పాండు ఆక్షేపించారు. జిల్లా ఉన్నతాధికారుల అనుమతి లేనిదే ప్రారంభం చేసేది లేదని ఆయన శిలాఫలకాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా ఆగ్రహానికి గురైన ఎంపీపీ కృష్ణా నాయక్ తహసిల్దార్ పై గట్టిగా మండిపడ్డారు. క్యాబినెట్ హెూదాలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు హాజరై ఆసుపత్రిని ప్రారంభిస్తే అడ్డుకోవడం తగదని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అధికారులకు, నాయకులకు తీవ్ర వాగ్వాదం జరగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువురిని చెదరగొట్టారు. ఆ తర్వాత చిన్నారెడ్డి ఆసుపత్రి ముందు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం డిసిసి  అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ దొడ్డి దారిన టికెట్ పొంది గెలుపొందిన నియోజకవర్గ ప్రతినిధి అభివృద్ధిని అడ్డుకుంటూ అధికారులను భయభ్రాంతులకు గురి చేసేలా బెదిరింపులకు దిగడం తగదన్నారు.





# ప్లాస్టిక్ రహిత సమాజంగా మారుద్దాం

## విఆర్ఎంఎస్ అధ్యక్షులు పర్యావరణ ప్రేమికులు దారం కుమారస్వామి

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జులై 03:**

అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్స్ రహిత  దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని పాల కేంద్రం వద్ద ఉన్న హనుమాన్ టెంపుల్ దగ్గర లయన్స్ క్లబ్ వనిత, విఆర్ఎంఎస్ వాలంటరీ సర్వీసుల ఆధ్వర్యంలో వి ఆర్ ఎం ఎస్ అధ్యక్షులు పర్యావరణ ప్రేమికులు  దారం కుమారస్వామి ప్లాస్టిక్ ఏవిధంగా మానవులకు దోహదకారిగా మారిందో ఫోటోల ద్వారా తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా ఉంటేనే మంచిదని బయటికి వెళ్ళినప్పుడు కంపల్సరీ జ్యూట్ బ్యాగులను తీసుకొని వెళ్లాలని కోరారు. అనుకోకుండా తప్పని పరిస్థితిలో పాల ప్యాకెట్లు, నూనె ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, బ్రెడ్ ప్యాకెట్లు, కవర్లలో వచ్చినప్పుడు వాటిని ఖాళీ బాటిల్స్ లో టైట్ గా నింపి మూత పెడితే ఎకోబ్రిక్ అంటారని అన్నారు. ఎకోబ్రిక్ అంటే ఇటుక లాగా వాడుకోవచ్చు అని తెలిపారు. ఇలా చేయడం వల్ల వీటితో అరుగులు సిమెంటు గోడలు, చిన్న ప్రహరీ గోడలు ఇలా బ్రిక్స్ తో కట్టుకోవచ్చుని,  దీనివలన ప్లాస్టిక్ వ్యర్ధాలు భూమిలోకి వెళ్ళవు అని తెలిపారు. లేకుంటే ఇలాంటి బాటిల్స్ ను రీసైక్లింగ్ కొరకు అమ్ముకోవచ్చుని ఇలా రీసైక్లింగ్ గా మారడం వల్ల ప్లాస్టిక్ అనర్ధాల ముప్పు నుండి తప్పించుకున్న వారం అవుతామని  దీంతో మనకు డబ్బు కూడ ఆదా అవుతుందని తెలియజేశారు. అనంతరం అక్కడికి వచ్చిన ఆత్మీయులకు ప్రయాణికులకు, ఆటో యజమానులకు జూట్ బ్యాగులను అందించి అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత సమాజంగా మారుద్దామని పిలుపునిచ్చారు. అనంతరం  పర్యావరణ హితంగా మొక్కలు కూడా విరివిరిగా నాటాల ని తెలియజేస్తూ మొక్కలు కూడా నాటడం జరిగినది. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సేవా తరుణి ఫస్ట్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత  వజినపల్లి శైలజ, బెస్ట్ క్లబ్ సెక్రటరీ హంగర్ రిలీఫ్  డోనర్ అవార్డు గ్రహీత తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, లయన్స్  క్లబ్ అధ్యక్షులు వాణి బృందం తో పాటు వి ఆర్ ఎం ఎస్ వాలంటరీ సర్వీస్ వారు పాల్గొన్నారు.





# ఏడుపాయల దేవస్థానం ఈవోగా కృష్ణ ప్రసాద్



**(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి-జులై 3 :**

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ నూతన ఈవోగా కృష్ణ ప్రసాద్ నియామకమయ్యారు. ఈ మేరకు కృష్ణ ప్రసాద్ బుధవారం ఏడుపాయల దేవాదాయ శాఖ కార్యాల యంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఏడుపాయల ఇంచార్జ్ ఈవో గా పనిచేసిన వినోద్ రెడ్డి నీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ఏసీగా నియమించడంతో ఆయన స్థానంలో కృష్ణ ప్రసాద్‌ను నియమిస్తూ దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే కృష్ణ ప్రసాద్ మెదక్ కలెక్టరేట్ కి వెళ్లి కలెక్టర్ రాహుల్ రాజును కలిశారు. ఏడుపాయలలో ఏడుపాయల ఆలయ చైర్మన్ బాలా గౌడ్ నూతన ఈవోను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



# మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ జులై 3:**

మన్ననూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో అందుతున్న వైద్య సేవల అమలుపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్ సెంటర్లల్లో అందుతున్న సేవల ప్రగతి రికార్డులను పరిశీలించి, మరింత బాధ్యతతో పని చేయాలని వాతావరణ మార్పులవల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అన్ని గ్రామాలలో నీటి నిల్వ లేకుండా చూడాలని, ప్రతి ఒక్కరికి పరిసరాల పరిశుభ్రతపై అవగహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ. రేణయ్య, స్థానిక వైద్య అధికారి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# శ్రీనివాసరావు అంటే గంగాధర్, గంగాధర్ అంటే చకిలం శ్రీనివాసరావు

**- ఘనంగా చకిలం శ్రీనివాస్ రావు 29వ వర్ధంతి**





**మిర్యాలగూడ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 03:**

సర్దార్ చకిలం శ్రీనివాస్ రావు పంతులు 29వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో అల్పాహారంతో పాటు స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చకిలం శ్రీనివాసరావు పంతులు కుమారులు చకిలం అనిల్ కుమార్, సునీల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ నాన్న చకిలం శ్రీనివాసరావు నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ రోజు ఉన్న కాంగ్రెస్ పార్టీలో ముఖ్య పదవులు అనుభవిస్తున్న వారందరూ కూడా తమ నాన్న ఆధ్వర్యంలో తయారైన కార్యకర్తలే అని తెలియజేశారు. ముఖ్యంగా తిరునగరు గంగాధర్ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేయడంతో పాటు చకిలం శ్రీనివాసరావు అంటే గంగాధర్, గంగాధర్ అంటే చకిలం శ్రీనివాసరావు అనే విధంగా కాంగ్రెస్ పార్టీకి పనిచేయడంతో పాటు తమతో ఉన్నటువంటి బీ.సీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కార్యకర్తలను కాపాడారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, లింగారెడ్డి, ఎండి ఖాదర్, ఉబ్బపల్లి మధు, గోవింద్ రెడ్డి, గంగాధర్, ఉదయ్ భాస్కర్, అశోక్, మలగం రమేష్, దుర్గారావు, వంశీ, కృష్ణ, కొంక శ్రీను, బాబ్జి, కొండలు, నాగేందర్, కోల వెంకన్న, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు రాయవరం ఆశ్రమంలో విద్యార్థులున్నా.. ఉపాధ్యాయులు లేరు



- నోటు పుస్తకాలు ఇవ్వడంలో ప్రధానోపాధ్యాయుడు నిర్లక్ష్యం
- తక్షణమే మౌలిక సమస్యలు పరిష్కరించాలి
- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ధర్మానాయక్, జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ డిమాండ్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జూలై 3:**

లింగాల మండలంలోని క్యాంపు రాయవరంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఉన్న పాఠాలు బోధించే బడి పంతులు లేకపోవడం దుర్మార్గమని తక్షణమే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధర్మానాయక్, జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో క్యాంపు రాయవరంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను బుధవారం విద్యార్థులచే అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. 100 మంది విద్యార్థులు ఉంటే బోధించే పంతులు ముగ్గురు మాత్రమే ఉపాధ్యాయులు ఉండటం పట్ల విద్యార్థులకు ఎట్లా న్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. ఒక క్లాసుకు ఆరు సబ్జెక్టులు ఉంటే ఒకటో తరగతి నుంచి 8వ. తరగతి వరకు ముగ్గురు ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు పట్ల ఎలా న్యాయం చేయగలుగుతారన్నారు. ఇప్పటికైనా సంబంధిత గిరిజన అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి అక్కడ ఖాళీ ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్లో ప్రారంభించి 20 రోజులు కావస్తున్న నేటి వరకు స్కూల్ డ్రెస్సులు, నోటు పుస్తకాలు, మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా నోటి పుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని, సంబంధిత జిల్లా అధికారులను వారు కోరారు. గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు ఫ్యాన్లు లేవని ఉన్న రూములకు కిటికీలు కూడా సక్రమంగా లేవని వర్షాకాలంలో రూములోకి కిటికీల నుంచి వర్షం వస్తుందన్నారు. చలికాలంలో విద్యార్థులు చలికి వణికి పోవాల్సిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతి రూములో ఫ్యాన్లు, కిటికీలు వెంటనే బిగించాలని వారు కోరారు .. వారం రోజులలో విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులచే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.





## ఎస్ఆర్ డిగి స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు

# పెట్రోల్‌తో నిరసన

- రూ.29వేలు ఇస్తేనే టీసీ, బోనఫైడ్ ఇస్తాం.. లేకపోతే ఇవ్వం..
- ప్రభుత్వ నిబంధనాలను తుంగలో తొక్కుతున్న ఎస్ఆర్ డిగి స్కూల్ యజమాని
- ఎస్ఆర్ డిగి స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని ఎన్ఎస్‌యుఐ డిమాండ్

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్ జులై 03:**

ప్రైవేట్ స్కూల్ యజమాన్యం అధిక ఫీజు వసూళ్లు చేస్తున్నారని, విద్యార్థిని తండ్రి టిసి ఇవ్వండి మా పిల్లలను ప్రభుత్వ స్కూల్ లో చదివిస్తామని అడిగితే, 29 వేల రూపాయలు ఇస్తేనే తీసి, బోనఫైడ్ ఇస్తామని చెబుతూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఎస్.ఆర్ డిగి స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని, ఎన్.ఎస్.యు.ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అరుణ్ రెడ్డి ప్రభుత్వాన్ని, డీఈవో ను డిమాండ్ చేశారు. బుధవారం ఓల్డ్ బోయిన్ డివిజన్ పరిధిలోని ఆర్.ఆర్ నగర్ లో ఎస్సార్ డిగి స్కూల్ యజమాన్యం, అక్రమ వసూలతో తన పిల్లల టిసి బోనఫైడ్



ఇవ్వడంలేదని విద్యార్థిని తండ్రి మహమూద్ మేరాజ్ పెట్రోల్ తో పాఠశాల ముందు నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న ఎన్.ఎస్.యు.ఐ మేడ్చల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ రెడ్డి అక్కడికి చేరుకొని మాట్లాడుతూ.... ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఎస్.ఆర్ డిగి స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. మహమ్మద్ మేరాజ్ తన పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదివించే స్తోమత లేక, ప్రభుత్వ పాఠశాల చదివిస్తానని తన పిల్లల టీసీ బోనఫైడ్ ఇవ్వాలని గత నాలుగు రోజులుగా వస్తూ ఉన్న కూడా ఎవరు పట్టించుకోవడంలేదని తెలిపారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తన పిల్లను గవర్నమెంట్ పాఠశాలకు పంపిస్తామని టిసి, బోనఫైడ్ అడగగా, సంవత్సరనికి లక్ష రూపాయలు ఫీజు అయితే, లక్ష యాభై మూడు వేల రూపాయలు కట్టారని ప్రిన్సిపాల్ చెబుతున్నారు. అయినా ఇంకా 29 వేల రూపాయలు కడితేనే బోనఫైడ్ టీసీ ఇస్తామని, లేకపోతే ఇవ్వమని, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ ప్రిన్సిపాల్ సారా కుమారి దురుసుగా ప్రవర్తించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పెట్రోల్ తో నిరసన వ్యక్తం చేశారు. చివరకు పోలీసుల సహాయంతో టిసి బోనఫైడ్ మూడు రోజుల్లో ఇస్తామని ప్రిన్సిపల్ చెప్పారు. తక్షణమే డిఇఓ స్పందించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తింపు రద్దు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.వై నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లమల్ల అడవుల్లో కెమెరా కంటికి చిక్కిన అడవి దున్న

– ఆశ్చర్యానికి గురైన అటవీశాఖ అధికారులు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జూలై 3:**



నల్లమల్ల అడవుల్లో అడవి దున్న సీసీ కెమెరాల ట్రాప్ లో కనపడడంతో ఒక్కసారి అటవీశాఖ అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలోని నంద్యాల జిల్లా ఆత్మకూరు డివిజన్ బైలుటి రేంజ్ పరిధిలోని అడవి దున్న సిసి ట్రాప్ లో కనపడడం జరిగింది అటవీ శాఖ అధికారులు తెలిపారు. 1870తర్వాత అడవి దున్న నల్లమల్ల అడవుల్లో కనిపించడం విశేషంగా ఉందని ఫారెస్ట్ అధికా రులు తెలిపారు. ఈ అడవి దున్న కర్ణాటక వైపు నుంచి కృష్ణ నదిని దాటి నల్లమల్లలోకి ప్రవేశించి ఉంటుందని అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు.

## దొంగతనానికి పాల్పడిన నలుగురి అరెస్టు

- 2రోజుల్లోనే కేసును చేదించిన పాలకుర్తి ఎస్సై సాయి ప్రసన్న కుమార్
- ఎస్సై, సిబ్బందిని అభినందించిన సీఐ మహేందర్ రెడ్డి

**పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)–జులై 03:**

మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం జ్యువలరీ షాప్ లో వెండి ఆభరణాలను దొంగలించిన నరసింహుల పేట మండలం మహబూబాద్ జిల్లా కి చెందిన భూక్య బుజ్జి, భూక్య కైలా, గుగులోత్ మీరా భూక్య అముకు అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకొని మీడియా ముందు ప్రవేశపెట్టిన సిఐ మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాల సహాయంతో వీరిని త్వరితగతిన పట్టుకున్నామని తెలిపారు.

## ప్రపంచ మెకానికల్ దినోత్సవం

– కేక్ కట్ చేసిన సంబరాలు చేసుకుంటున్న బోయిన్‌పల్లి టువీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 03:**

ప్రపంచ మెకానికల్ దినోత్సవం బుధవారం నాడు బోయిన్ పల్లిలో టువీలర్స్ మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి కంసారీ బజార్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.మెకానికులు కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధి డి. శ్రీనివాస్ మెకానిక్ మాట్లాడుతూ మెకానికల్ అనేదిశక్తి , కదలికలను కలిగి ఉండే భౌతిక యంత్రాల అధ్యయనం. ప్రపంచ మెకానిక్స్ డే అనేదిమెకానిక్ నిపుణులు అందించే సేవను గుర్తించడానికి కేటాయించిన రోజు అన్ని డి శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో బోయినపల్లి టూవీలర్ మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.మహేష్ జనరల్ సెక్రెటరీ ఎం.డి హైమదు హుస్సేన్, ట్రెజరీ సి.హెచ్ మురళి రెడ్డి, డి.శ్రీనివాస్, వేణు, డేవిడ్, రఫ్రా తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించిన ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–జులై 03:**

ఎంపీపీ ఎంపీటీసీల పదవి కాలం ముగిసిన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజక వర్గం శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి, ఇంచా ర్జ్ ఝూన్సీ రాజేందర్ రెడ్డిలు బుధవారం వారికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పదవి కాలం ముగిసిన అమ్మాపురం ఎంపీటీసీ ముద్దం విక్రం రెడ్డి, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, సోమారం ఎంపీటీసీ ముని గేటి శోభలతో పాటు తొర్రూరు, పెద్దవంగర, రాయపర్తి, కొడకండ్ల, దేవరుప్పల, పాలకుర్తి ఎంపీటీసీ లతోపాటు మరి కొంత కొంతమంది ఎంపీపీలను ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డిలు శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. అనంత రం పదవి కాలం ముగిసిన ఎంపీపీ ఎంపీటీసీ లు కూడా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝూన్సీ రాజేందర్ రెడ్డిలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాటో నెహ్రూ నాయక్, కొడ కండ్ల మండల ఇంచార్జ్ గంజి ప్రసాదరెడ్డి, ఎంపీపీ ఎంపీటీ సీలు, ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు జొన్న పంటపై పిచికారి చేసుకునే విధానంపై అవగాహన

– వ్యవసాయ విస్తరణ అధికారి సీతారాం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)–జులై 3:**

అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో రైతులు పండించిన పంట పొలాల వెళ్లి పరిశీలించడం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారి సీతారాం ప్రస్తుత సీజన్లో రైతులు జొన్న పంటను ఎలా కాపాడుకోవాలని విషయంపై రైతులకు సంపూర్ణంగా అవగాహన కల్పించారు. జొన్న పంటకు కత్తెర పురుగు వస్తే వాటిని ఎలా నివారించుకోవాలో రైతులకు తెలిపారు. ఈ కత్తెర పురుగు నివారించేందుకు స్పైనోసాడ్ 0.3 గ్రామాల లీటర్ నీరు లేదా క్లోరంతనిలిప్రొల్ 0.3 గ్రాముల లీటర్ నీరు చొప్పున ఉదయం సాయంత్రం పిచికారి చేసుకోవాలని ఏఈఓ సీతారాం రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు సామ్య, జయేందర్, బుజ్జి లతోపాటు మరి కొంతమంది పాల్గొన్నారు.

